# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 09.07.2017.**

## తక్కువ వడ్డీకి సబ్సిడీపై లోన్ ఇప్పిస్తానని రూ.45 లక్షలు కాజేసిన ఇద్దరు మోసగాళ్ళ అరెస్ట్

స్టేట్‌ఫైనాన్స్ కార్పోరేషన్‌లో తక్కువ వడ్డీకి లోను మంజూరు చేయిస్తామని పత్రిక ప్రకటన ద్వారా ఒక వ్యక్తిని నమ్మించి, అతని వద్ద నుండి రూ.45 లక్షలు కాజేసి మోసానికి పాల్పడిన ముఖ్య సూత్రధారితో పాటు మరో మహిళను ది.9.7.17న శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు లా & ఆర్డర్ డిసిపి-1 డా.శ్రీగజరావు భూపాల్ ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సెంట్రల్ జోన్ ఏసిపి శ్రీ సత్యానందం ఆధ్వర్యంలో మాచవరం ఇన్‌స్పెక్టర్ శ్రీ ఉమామహేశ్వరరావు, వారి పోలీస్ సిబ్బందితో కలసి ది.9.7.17న అరెస్ట్ చేయడం జరిగింది.

కడప జిల్లా ఎర్రముక్క పల్లికి చెందిన పట్నం సురేంద్ర బాబు అలియాస్ లోకేష్ రెడ్డి అలియస్ శివ ప్రసాద్ (36) బీఈడి వరకు చదువుకున్నాడు. గతంలో కడపలో సురక్ష అనే ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో ఫీల్డ్ అసిస్టెంగ్‌గా పని చేసి మానేశాడు. సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుని తనతో గతంలో ఫైనాన్స్ కంపెనీలో పని చేసిన సాత్రి అనిత అలియాస్ స్వాతి ప్రియ (27)ను కలుపుకున్నాడు. గతంలో ఫైనాన్స్ కంపెనీలో పని చేసిన అనుభవంతో తక్కువ వడ్డీకి స్టేట్‌ఫైనాన్స్ కార్పోరేషన్‌లో లోను మంజూరు చేయిస్తానని పత్రికలో ప్రకటన ఇవ్వగా విజయవాడ ఎల్.ఐ.సి కాలనీకి చెందిన నాయుడు రవివర్మ అనే వ్యక్తి పత్రికా ప్రకటనకు ఆకర్షితుడయ్యాడు. అనంతరం ప్రకటనలో ఇచ్చిన ఫోన్ నంబరుకు ఫోన్ చేస్తే అనిత, స్వాతి ప్రియగా మాట్లాడి నెలకు 0.80పైసలు వడ్డీకు లోన్ మంజూరు చేయిస్తామని, నమ్మకం లేకుంటే గతంలో ప్రసాద్ అనే వ్యక్తికి తాను లోను మంజూరు చేయించామని, అతనికి ఫోన్ చేసి నిర్ధారించుకొమ్మని చెప్పగా ఫిర్యాది ఫోన్ చేస్తే సురేంద్ర బాబే ప్రసాద్‌గా మాట్లాడి నాయుడు రవివర్మను నమ్మించాడు. నిజమనుకుని నమ్మిన రవివర్మ లోను ఇప్పంచమని కోరాడు. మొత్తం రూ.2.80 కోట్లు లోను ఇప్పిస్తానని సురేంద్రబాబు నమ్మించాడు.

అనంతరం లక్షకు 5వేలు కట్టాలని వేరు వేరు పేర్లతో, వేరు వేరు నెంబర్లతో సురేంద్రబాబు మరియు అనితలు పలుమార్లు ఫోన్‌లు చేస్తూ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుండి మాట్లాడుతున్నట్లుగా రవివర్మను నమ్మించి అతని వద్ద నుండి సుమారు రూ.45 లక్షలు వరకు వసూలు చేయడం జరిగింది.

కాలం గడుస్తున్న కొద్దీ ఎంతకూ లోన్ మంజూరు కాకపోవడంతో అనుమానం కలిగిన నాయుడు రవివర్మ తాను మోసపోయినట్లు గ్రహించి మాచవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది. ప్రాధమిక దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి చాకచక్యంగా ఈ కేసును చేధించిన మాచవరం పోలీసులు ఇద్దరు నిందితులైన సురేంద్రబాబు అలియాస్ లోకేష్ రెడ్డి, అలియాస్ శివప్రసాద్ మరియు సాత్రి అనిత అలియాస్ స్వాతి ప్రియను ది.9.7.17న అరెస్ట్ చేయడం జరిగింది.

ఇదేవిధంగా నెల్లూరుకు చెందిన దండివాది వెంకట రమణ, దువ్వూరి సజితలను కూడా మోసం చేశారు.

ప్రజలు ఇటువంటి మోసపూరిత ప్రకటనలు చూసి మోసపోకుండా అప్రమతంగా ఉండాలని పోలీసు వారి విజ్ఞప్తి.

-- xx --